నేడు ఉమ్మడి విశాఖ జిల్లాలో మంత్రి పార్థసారథి పర్యటన

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి సోమవారం ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పర్యటించనున్నారు. వాయుమార్గం ద్వారా ఉదయం 8.50 గంటలకు విశాఖ చేరుకొని నోవాటెల్ లో కాసేపు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా 11.00 గంటలకు అనకాపల్లి జిల్లా మాడుగుల చేరుకొని అక్కడ టి.టి.డి. కళ్యాణ మండపంలో జరిగే డిసిసిబి రుణ పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తితో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్నం భోజనం తర్వాత 2.30 నుంచి 5.00 గంటల వరకు సత్యవరం గ్రామంలో జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పాల్గొంటారు. అనంతరం రాత్రికి విశాఖ చేరుకుంటారు.

దేశంలో అభివృద్ధి పేరుతో విధ్వంసానికి కుట్ర

- సీపీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేవి సత్యనారాయణమూర్తి
- అరుణక్క సంస్మరణ సభలో నివాళులర్పించిన సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు

విశాలాంధ్ర-పెందుర్తి : దేశంలో అభివృద్ధి పేరుతో కేంద్ర ప్రభుత్వం విధ్వంసానికి కుట్ర పన్నుతుందని సిపిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేవి సత్యనారాయణమూర్తి విమర్శించారు. ఇటీవల పోలీసులు కాల్పుల్లో అమరురాలు అయిన అరుణక్క సంస్మరణ దినోత్సవం పెందుర్తి మండలం కరకవానిపాలెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేవీ సత్యనారాయణమూర్తితో పాటు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు, సమితి సభ్యులు వై. రాంబాబు, నాయకులు నాగభూషణం, అచ్యుతం, ఆదినారాయణ, పి ఓ డబ్ల్యు నాయకురాలు లక్ష్మి, సిపిఐ ఎమ్ ఎల్ నాయకులు ప్రజా సంఘాలు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అరుణక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విప్లవ సాహిత్యంతో పాటలు పాడి, నృత్యాలు చేస్తూ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా జేవిఎస్ మాట్లాడుతూ ఇప్పటికే పారిశ్రామిక సేవల రంగాలను ఆక్రమించుకున్న పెట్టుబడిదారులు, ఇప్పుడు వ్యవసాయ రంగాన్ని కొల్లగొట్టడానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. అభివృద్ధి పేరుతో చిన్న, సన్నకారు రైతులను వారి భూముల నుండి తరిమేసి ఆక్రమించుకోవడానికి ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. పెట్టుబడిదారుల కుతంత్రాలను అడ్డుకోవడానికి ప్రయత్నించే మావోయిస్టులను వరసగా అంతమొందిస్తున్నారని వాపోయారు. సమాజంలో ప్రశ్నించేవారు లేకుండా చేయడమే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంకల్పంగా కనిపిస్తోందని దుయ్యబట్టారు. శ్రీకాకుళం ఉద్యమంలో మావోయిస్టులు సాగించిన పోరాటంతోనే రైతులకు హక్కులు దఖలుపడ్డాయని గుర్తు చేశారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలతో సిపిఐ కి రాజకీయ సిద్ధాంత బేధాలు ఉన్నప్పటికీ మావోయిస్టులు చేపట్టిన సేవలకు సిపిఐ ఎల్లప్పుడు మద్దతు ఇస్తూనే వస్తోందని వెల్లడించారు. కేంద్రం కుట్రలను ఎదుర్కోవడానికి ప్రజా సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు కలిసికట్టుగా పోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన అరుణక్క జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జెవి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు.

గిరి ప్రదక్షిణకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం వరహా లక్ష్మీనృసింహ స్వామివారి గిరిప్రదక్షిణ, ఆలయ ప్రదక్షిణ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి, 35 కిలోమీటర్ల మేర మూడు సంవత్సరాలపాటు గిరి ప్రదక్షిణ చేస్తే ఓ భూ ప్రదక్షిణ తో సమానం . అదేవిధంగా సంవత్సరంలో వచ్చే ప్రతి నెల పౌర్ణమి ఆలయం చుట్టూ 32 ప్రదక్షిణలు చేస్తే ఓ గిరిప్రదక్షణ తో సమానం . మనసును ప్రాపంచిక విషయ చింతన నుండి భక్తిభావాలవైపుకు మళ్ళించడానికి ప్రదక్షిణ తోడ్పడుతోంది. ఈ విధంగా మనస్సును ముందుగా శుభ్రపరచుకుని, పవిత్ర మొనరించు ద్వారా తరువాత మూల విరాట్టును దర్శించుకొని నపుడు, ఇతర ఆలోచనలు లేకుండా పరిపూర్ణమైన మనస్సుతో దైవాన్ని ప్రార్థించడానికి, దైవం మనస్సును సంపూర్ణంగా లగ్నం చేయడానికి ప్రదక్షిణ ఉపకరిస్తుంది. ప్రదక్షిణ అనే పదంలోని ప్రతి అక్షరానికి భావార్థం ఉంది. 'ప్ర' అనగా పాప నాశనం, 'ద' అనగా కోరికలు నెరవేర్చు ట అని, 'క్ష' అనగా భవిష్యత్తు జన్మల నుండి విమోచనం అని 'ణ' అనగా జ్ఞానం ద్వారా ముక్తిని ప్రసాదించినది అర్థం. ప్రదక్షిణలో సవ్యప్రదక్షణ, అపసవ్యప్రదక్షణ అని రెండు పద్ధతులున్నాయి. గడియారంలో ముల్లులు తిరిగే దిశలో చేసే ప్రదక్షణ సవ్యప్రదక్షణ అంటారు. ఈ ప్రదక్షిణలో విగ్రహం భక్తునికి కుడిప్రక్కన ఉంటుంది. అపసవ్య ప్రదక్షణ ఎడమ పక్కన ఉంటుంది. శుభకార్యాలలో సవ్యప్రదక్షణ, శుభకార్యాలలో అపసవ్యప్రదక్షణ ఉంటుంది. ప్రదక్షిణ ఎన్నిసార్లు చేయాలి భక్తులు ఇష్టాయిష్టాలు పై ఆధారపడి ఉంటుంది. తక్కువ సంఖ్యలో ప్రదక్షిణలు చేసేటప్పుడు సాధారణంగా బేసి సంఖ్యల యిన ఒకసారి, మూడు సార్లో, ఐదుసార్లు, తొమ్మిదిసార్లు, పదకొండుసార్లు చేస్తారు. 108 సార్లు, 116 సార్లు, 1108 సార్లు చేస్తారు. కొన్ని సందర్భాల్లో ప్రతిరోజూ ఒక నిర్ణీత సమయంలో 11 రోజులు, 40 రోజులు కూడా చేస్తున్నారు. ఏదైనా కోరిక నెరవేరడానికి ప్రతిరోజూ ఎన్ని ప్రదక్షిణలు చొప్పున ఎన్ని రోజులు చేస్తామని మొక్కుకోవడం కూడా జరుగుతుంది. ప్రదక్షిణలు బేసి సంఖ్యలో చేయడానికి ఒక కారణం కూడ ఉంది. ప్రదక్షిణలు ఇంకా 'సరి' కాలేదు (అంటే పూర్తి కాలేదు) కాబట్టి బకాయి పడ్డ ఆ ప్రదక్షిణలు పూర్తి చేయించు కొనడానికి రప్పించుకుని దైవ దర్శన భాగ్యం మళ్ళీ కలుగుతుందని భావించి భక్తులు ప్రదక్షిణలు 'బేసి' సంఖ్యతో చేసి వదిలి పెడతారు. పెద్ద పెద్ద పర్వతాలకు, సరస్సులకు ప్రదక్షిణలు చేసేటప్పుడు కొన్ని కిలోమీటర్ల దూరం నడవవలసి వస్తుంది. ఉదాహరణకు అరుణాచలంలో గిరిప్రదక్షణ చేసేటపుడు ఏడు కిలోమీటర్లు దూరం నడవలాని అంటారు. అట్టి పరిస్థితులలో ఆపకుండా ప్రదక్షణ చేయాలనే నియమం లేదు. భక్తుని ఓపికనుబట్టి, అవసరాన్ని బట్టి మధ్యమధ్యలో ఎన్ని సార్లైనా విశ్రాంతి తీసుకొన వచ్చును. ఆహారం కూడ తీసుకొన వచ్చును. ప్రదక్షణను మౌనంగాకాని, మనస్సులో సంబంధిత భాగావన్నామాన్ని స్మరిస్తూగాని, బిగ్గరగా సంకీర్తన చేస్తూగాని, ధ్యానావస్థలో మనసు మనసునుంచి గాని చేయవచ్చు. ప్రదక్షనాను ప్రారంభించాక పూర్తయ్యేవరకు మనస్సును భగవంతునిపై లగ్నం చేయడం వలన అది ఒక విధమైన ధ్యానావస్థకు దారితీస్తుంది.

సమ్మెను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-మల్కాపురం : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా నిర్వహించబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటిఈసి ఆధ్వర్యంలో ఆదివారం త్రినాధపురం కోడలి వద్ద నిరసన కార్యక్రమం చేయడం అయినది. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కాంద్రేగుల సత్యాంజనేయ పాల్గొని మాట్లాడుతూ హెచ్పీసీఎల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్ మరియు ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు సమాన వేతనం 26 వేల రూపాయలు నెలకు ఇవ్వాలని అలాగే స్థానికులకే ఉపాధి అవకాశాలు 75% ఇవ్వాలని మరియు విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ఉక్కులో తొలగించిన నాలుగువేల మంది కాంటాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు మరియు కష్టపడి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను నాలుగు కోడలుగా విభజించి కాంట్రాక్ట్ కార్మికులకు నష్టం కలిగిస్తున్న ఈ నాలుగు లేబర్ కోళ్లని వెంటనే రద్దు చేయాలని మరియు 2025 జూలై నెల 7వ తేదీ సాయంకాలం నాలుగు గంటల 30 నిమిషాలకు పైప్ లైన్ జంక్షన్ వద్ద స్కూటర్ మరియు బైక్‌లతో ర్యాలీ జరుగుతుంది జింక్ గేటు వరకు కావున ఈ ర్యాలీలకు పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మికులందరూ తమ స్కూటర్లను బైకులను పట్టుకుని ఏఐటీయూసీ జండాలను పట్టుకుని హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మల్కాపురం జూన్ కార్యదర్శి గుడాల రాంబాబు, ఆటో కార్మిక సంఘం నాయకుడు నరసింహరావు, వీధి విక్రయ కార్మిక సంఘం నాయకులు సత్యనారాయణ, డి.సత్యనారాయణరెడ్డి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్‌కు గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర-విశాఖపట్నం: పరిశోధన, సామాజిక ఆవిష్కరణలకు చేసిన కృషికి గుర్తింపుగా ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌కు ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈమేరకు పోలాండ్‌లోని బైడ్‌గోస్జ్‌లోని డబ్ల్యూ ఎస్ జీ యూనివర్సిటీలో జరిగిన ప్రతిష్టాత్మక స్ప్రింగర్ అంతర్జాతీయ సదస్సు "నెట్‌వర్కింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఎక్స్‌పర్ట్ అప్లికేషన్స్ అండ్ సెక్యూరిటీ" (ఎన్ ఐ సి ఈ టీ స్ 2025)లో ముఖ్య వక్తగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన నెక్సస్ ఎనర్జీ అవార్డ్స్ 2025లో ఆచార్య జేమ్స్ స్టీఫెన్ గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలేషన్ అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. సాంకేతికత, భద్రత, సామాజిక అనువర్తనాలలో అభివృద్ధి చెందుతున్న పోకడలపై నిపుణులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మేకా జేమ్స్ స్టీఫెన్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ చేపట్టిన పరిశోధనా కార్యక్రమాలను, ముఖ్యంగా "కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ అక్షరాస్యత వేదిక ద్వారా అట్టడుగు వర్గాలకు సాధికారత" అనే ప్రధాన ప్రాజెక్టుపై ముఖ్య ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్ట్ గ్రామీణ, అట్టడుగు వర్గాల ప్రజలను డిజిటల్‌గా అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధస్సును ఉపయోగించి అక్షరాస్యత మరియు సామాజిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తోంది. దీనిలో అభివృద్ధి చేయబడిన ఒక నమూనా అప్లికేషన్ విశాఖజిల్లాలోని పెందుర్తి మండలంలో ఐదు గ్రామాలలో విజయవంతంగా అమలు చేశారు. సామాజిక న్యాయం, అట్టడుగు వర్గాలందరికీ సమాన అవకాశాలపై దృష్టి సారించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆదర్శాలకు అనుగుణంగా, సాంకేతికత సహకారంతో సామాజిక ఉన్నతికి శక్తివంతమైన సాధనాలుగా ఎలా ఉపయోగపడతాయో ప్రొఫెసర్ స్టీఫెన్ తెలియజేశారు. ఈ సదస్సులో పలువురు పరిశోధకులు నిపుణులు పాల్గొన్నారు.

భీమిలి రాజకీయ పితామహుడు 'మొకర'

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర-భీమిలి : అలుపెరగని ప్రజాసేవకుడు, రాజకీయ దురందురుడు, భీమిలి రాజకీయాలకే వన్నెతెచ్చిన గొప్ప రాజకీయ జిజ్ఞాసి మొకర నారాయణరావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.మొకర నారాయణరావు 13వ వర్ధంతి సందర్భంగా భీమిలి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి గంటా నూకరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమిలి జోన్ 3వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఒకే పార్టీలో ఉంటూ రాజకీయాలకే వన్నె తెచ్చారని అన్నారు. భీమిలిలో రాజకీయ చైతన్యానికి మొకర నారాయణరావు ప్రథముడని అన్నారు. ఆయన పుట్టింది నాగవంశం కులంలో అయినా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందించారని అన్నారు. నాడు యువత రాజకీయరంగ ప్రవేశం కొరక నూతన ఒరవడికతో అడుగులు వేశారని, నేడు భీమిలిలో యువత రాజకీయ ప్రవేశానికి అదే నాంది పలికిందని అన్నారు. మొకరనారాయణరావు తన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు పొందారని అన్నారు. వుడా డైరెక్టర్ గా, భీమిలి మున్సిపల్ వైస్ చైర్మన్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నో పదవులు పొందినా ఎంతో అనుకవతో రాజకీయాలు చేసేవారని అన్నారు. నేడు యువత ఆయన రాజకీయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, జలగడుగుల మురళి, పైడిపల్లి నర్సింగరావు, కుప్పిల గురుమూర్తి, ఆదర్శ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు మాస్టర్, అప్పికొండ నూకరాజు, అప్పికొండ నర్సింగరావు, నొల్లి రమణ, బొడ్డు రమేష్, కందుల సుందర్ రావు, సంజీవరావు, సుంకర లక్ష్మణరావు, అల్లిపిల్లి సతీష్, వియ్యపు పోతురాజు, వియ్యపు నాయుడు, నెక్కెళ్ళ వెంకటరావు, రేగాని శంకర్, కర్రి శివ, శ్రీనివాసరావు మాస్టర్, వాసుపల్లి వంశీ, దౌలపలి హరీష్, దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం పట్టివేత

విశాలాంధ్ర-మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మల్కాపురం పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో భాగంగా ఆదివారం మల్కాపురం యారాడకు వెళ్లి మార్గంలో తనిఖీలు నిర్వహించగా బాయన ఈశ్వరరావు అను వ్యక్తి తన యొక్క వాహనం ఏపీ 31 సిఎల్ 6454 అను నెంబర్ గల ద్విచక్ర వాహనంపై 55 మద్యం బాటిల్స్‌ను అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకొని అతనిని మద్యం బాటిల్స్‌ను, అతని వాహనంను అదుపులోకి తీసుకోవడం జరిగింది. తెలిపారు సిటీ కమిషనర్ ఆదేశాల మేరకు కత్తికమైన సమాచారాలతో తనిఖీలు నిర్వహించడం జరిగి అధికారులు తెలిపారు.

అధ్వానంగా రామాలయం గొర్లెవారి కల్లాలు రోడ్డు

- చెరువును తలపిస్తున్న రోడ్డు పట్టించుకోని అధికారులు
- చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తున్న రోడ్లు

విశాలాంధ్ర-ఆనందపురం : కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొన్ని గ్రామాల్లో రోడ్లపై దృష్టి సారించినప్పటికీ కొన్ని మాత్రం పనులు కాకుండా నిరుపయోగంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండిపోయాయి. ఇప్పుడు అవే ప్రజలకు శాపంగా మారాయి చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తున్నట్లుగా రోడ్లు కనువిందుగా వాహనదారులకు దర్శనమిస్తున్నాయి. వివరాల్లోకెళ్తే ఆనందపురం మండలం బంటుపల్లి వారి కల్లాలు రామాలయం నుండి గొర్ల వారి కల్లాలకు వెళ్లే రోడ్డు పూర్తి అద్వాన స్థితిలో ఉంది సుమారు 20 సంవత్సరాలుగా ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే లేడు చిన్నపాటి వర్షం పడితే చాలు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి కొంతమంది గాయాలపాలు అయినప్పటికీ అధికారులు రాజకీయ నాయకులు ఈ రోడ్డు సమస్యకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలోపరిష్కారం చేయలేదని తెలుస్తుంది సుమారు ఒక కిలోమీటర్ పరిధి రామాలయం నుండి గొర్లె వారి కల్లాలు అటువైపు వెళ్ళాలంటే సుమారు పది నిమిషాలకు పైగా సమయం వెచ్చించవలసి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి రోడ్డు బాగు చేయాలని అలాగే మట్టి రోడ్డులో ఉన్న గుంతలను ముందుగా పూడ్చి నట్లయితే కొంతమేర వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని తర్వాత రోడ్డు పనులు పూర్తి చేయవలసిందిగా వాహనదారులు , స్థానిక ప్రజలువిజ్ఞప్తి చేస్తున్నారు.

విమ్స్‌ని పూర్తిస్థాయి ప్రభుత్వ ఆసుపత్రి చేయాలి

తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ప్రియాంక దండి

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా పేదలకు సాధారణ ఖర్చుకే వైద్యం అందించాలని గొప్ప లక్ష్యంతో మొదలు పెట్టారని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి అన్నారు. ప్రస్తుత పరిస్థితులో పేదలకు ఉచిత ఆరోగ్య సేవలకు అందుబాటులో ఉన్న సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి కేజీహెచ్‌లో రోగుల రద్దీ పెరగటంతో అనుకున్న స్థాయిలో పేదలకు వైద్యం అందించడంలో విఫలమవుతోందని, విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న విమ్స్ ని పూర్తి స్థాయి ప్రభుత్వ ఆసుపత్రి చేస్తే ఉత్తరాంధ్ర ప్రజలకు మేలు జరుగుతుందని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకి ఆమె ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు, గతంలో అనేక సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసానని, ఆసుపత్రిలో పర్యటించానని ఆమె అన్నారు, ఆసుపత్రి సిబ్బందికి కూడ జీతాలు సరిపోక ఇబ్బంది పడుతున్నారని, ఇంకా చాలా శాఖల్లో సిబ్బందిని భర్తీ చేయవలసి ఉన్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని, అన్ని విషయాలు వెలగపూడి రామకృష్ణ బాబు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ప్రియాంక విజ్ఞప్తి చేసారు.

దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయండి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ...

విశాలాంధ్ర-విశాఖ సిటీ : జూలై 9న జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు జరుగనున్న దేశవ్యాప్తంగా సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం శతాబ్దాల కృషితో సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా మార్చినప్పటి నుంచి కార్మికుల హక్కులు క్షీణించాయని తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.17 ద్వారా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిర్వీర్యమయ్యిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా జీవో 17ను రద్దు చేసి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న 46,000 భీమా క్లెయిములకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నలుగురు లేబర్ కోడ్లు భవన కార్మికుల పాలిట శాపమని, వాటిని రద్దు చేయాలని, జరిగే సమ్మెలో జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జీవీఎంసీలో మూలనపడ్డ ఎలక్ట్రికల్ కార్లు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : జీవీఎంసీలో లక్షల రూపాయలు పెట్టి సుమారు 25 ఎలక్ట్రికల్ కార్లు కొనుగోలు చేశారు. నాలుగేళ్ల తర్వాత ప్రస్తుతం అవన్నీ షెడ్ కు చేరిపోయాయి. ప్రజాధనాన్ని అధికారులు దుర్వినియోగం చేయడానికి పెద్ద ఎత్తున వెనుకాడడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. లక్షలాది రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన ఎలక్ట్రికల్ వాహనాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్లే వేగంగా మూలన పడ్డాయని డ్రైవర్లు అంటున్నారు. ప్రస్తుతం జీవీఎంసీ సెల్లార్లో వీటిని పార్కింగ్ చేశారు. సోలార్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకున్న జీవీఎంసీ ఇప్పుడు చార్జింగ్ కార్ల వాడకానికి కార్లే రిపేరుకు చేరుకోవడంతో ఆ ప్రాంతం నిర్మానుషంగా మారిపోయింది. మరోవక్క నిర్వహణ మరమ్మత్తులు సక్రమంగా చేయకపోవడం వల్లే ఖరీదైన కార్లు వేగంగా పాడయ్యాయని మరి కొంతమంది ఆరోపిస్తున్నారు. నెలకు వేళల్లో పెట్టి అధికారులకు అద్దె వాహనాలు తీసుకుంటున్న జీవీఎంసీ, సొంత వాహనాల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

9న పారిశ్రామిక బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తగరపువలస : తగరపువలస జి ఆర్ భవన్లో ఏఐటీయూసీ సిపిఐ సంయుక్త సమావేశం కొండ పు ఈశ్వర్ రావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో కొండపేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల తొమ్మిదో తారీఖున పారిశ్రామిక బందును జయప్రదం చేయాలని కోరారు భీమిలి ఏరియా సిపిఐ కార్యదర్శి కానూరు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి కార్మిక చట్టాలను 44 చట్టాలు నాలుగు కోర్టులుగా విభజించి కార్మిక హక్కుల్ని హరించి వేయడానికి ఈ కేంద్ర రాష్ట్ర గవర్నమెంట్ లు పూనుకోవడం దురదృష్టకరమని అన్నారు సిపిఐ నాయకులు మోనాఅప్పలరాజు మాట్లాడుతూ దేశంలో కార్మిక చట్టాలను పోరాటాలు చేసి సాధించుకున్నామని మరి ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కుల్ని హరించే త్రిరోగమున పరిస్థి లోనికి తీసుకు వెళ్లడానికి కార్మికులకు పని భద్రత లేదని 10 గంటల పని 12 గంటలు చేయమని యాజమాన్యాలు కార్మికుల మీద వాళ్ల ఇష్టానుసారం కార్మికుల కష్టాన్ని గురిచేసి అనారోగ్య పాలు చేస్తున్నారన్నారు కావున కార్మికులందరూ ఈనెల తొమ్మిదో తేదీన జరుగు బందును జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్ల నరసింహులు చిల్ల రాము పైడి ఆ ఊరి వీర్రాజు చిల్ల అప్పలసూరి గీడుతూరి సూరిబాబు గోవిందరావు సన్నీ బాబు లక్ష్మణరావు దుంప శ్రీను తోటయ్య అప్పారావు రాము తదితరులు పాల్గొన్నారు.

సీఐ చెప్పినా దౌర్జన్యంగా తాగునీటి బోరు వద్ద అక్రమ తవ్వకంపై ఫిర్యాదు

విశాలాంధ్ర-పద్మనాభం : పాతకొవ్వాడ గ్రామంలో గ్రామ కంఠం సర్వే నెంబర్ 97 లో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అభివృద్ధి నిధులతో డ్రిల్లింగ్ చేసిన త్రాగునీటి బోరు వద్ద అక్రమ తవ్వకాలు చేయవద్దని గతంలో పద్మనాభం సీ ఐ చెప్పినప్పటికీ కొంతమంది వ్యక్తులు అక్రమ తవ్వకాలు చేపట్టి ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని స్థానిక మహిళ తమటపు నాగమణి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ నిధులతో నిర్మించిన తాగునీటి బోరు ప్రజలందరికీ ఉపయోగపడేందుకు డ్రిల్లింగ్ చేశారని ,బోరు ప్రాంతంలో ఎందుకు గ్రావెల్, మట్టి తొలగిస్తున్నారని ప్రజల హక్కుల్లో భాగంగా సంఘటన స్థలం వద్ద అడ్డుకోవడానికి తాను ప్రయత్నించడంతో తన పై దుర్భాషలాడి దౌర్జన్యంగా,అక్రమంగా తవ్వకాలు చేశారని ఫిర్యాదు చేశారు.సిరికి త్రిమూర్తులు,తొత్తడి వెంకునాయుడు,బండారు అప్పల సత్యం కొంతమంది వ్యక్తులను పోగేసుకుని వచ్చి ఈ అక్రమ దౌర్జన్య సంఘటనకు పాల్పడినట్టు నాగమణి తెలిపారు. ఇదే తాగునీటి బోరుకు గతంలో ఫ్లాట్ ఫారం నిర్మించేందుకు కాంట్రాక్ట్ సిబ్బంది పనులు చేస్తున్న సమయంలో వారు అడ్డగించగా ఫిర్యాదు చేయడం జరిగిందని,రెవెన్యూ శాఖ వారు సర్వే చేసి అప్పగించే వరకు బోరు వద్ద ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేయవద్దని పద్మనాభం సీఐ గతంలో వారికి హెచ్చరించినప్పటికీ భేఖాతర్ చేస్తూ దౌర్జన్యంగా,అక్రమ తవ్వకాలు చేసినట్టు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో కూడా సీఐ, తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలకు ఫిర్యాదు చేసామని,త్వరితగతిన ఈ సమస్యపై చర్యలు తీసుకొని ప్రజలకు త్రాగునీరు అందించాలని కోరారు.

ఇంటింటికి ప్రభుత్వ పథకాలు : ఇల్లపు

విశాలాంధ్ర-గాజువాక : గడప గడపకు ప్రభుత్వ పథకాలు చేరవేతే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఇల్లపు ప్రసాదు అన్నారు. బీసీ కాలనీ 11వ బూతు పరిధిలో నిర్వహించిన సుపరిపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన మంచి పనులను భవిష్యత్తులో చెయ్యబోయే పనులను ప్రజలకు వివరించారు. 85 వార్డు బీసీ కాలనీ 11వ బూత్ కన్వీనర్ మేడిశెట్టి వెంకటేశ్వరరావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, టీడిపి నాయకులు ఎదురు గౌరినాయుడు, కొసిపల్లి శ్రీనివాసరావు, బండారు చందు రమేష్, గజ్జల నూకరాజు టీడిపి మహిళా నాయకురాలు గంతకోరు సత్యవతి, టీడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమర యోధునిగా, పార్లమెంటేరియన్‌గా, ఉప ప్రధానిగా, కేబినెట్‌లో అనేక కీలక శాఖలను నిర్వహించి దేశానికి సేవలు అందించిన బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి చీఫ్ జనరల్ మేనేజర్లు బి.రామచంద్రప్రసాద్, బి.అశోక్ కుమార్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది నివాళులర్పించారు.

విశాఖ సిటీ : బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం నగర వైసిపి కార్యాలయంలో జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు కేకే రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రామ్ ఆదర్శ నాయకుడు అన్నారు. దేశానికి ఉప ప్రధానిగా సేవలందించి అందరి మనలను అందుకున్నారని కొనియాడారు. అనంతరం పేదల కోసం చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు మళ్ళ విజయ ప్రసాద్ , మొల్లి అప్పారావు , పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర పార్టీ నాయుకులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ , జిల్లా పార్టీ కోశాధికారి అనిల్ కుమార్ రాజు, కార్పొరేట్లు రెయ్యి వెంకట రమణ, బిపిఎన్ కుమార్, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, సనపల రవింద్ర భరత్, పులగం కొండా రెడ్డి, కర్రి రామి రెడ్డి, వంకాయల మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య

సమరయోధుడు, దళిత జనోద్ధారకుడు బాబు జగజ్జీవన్ రామ్ 39వ వర్ధంతి కార్యక్రమం జీవీఎంసీ 88 వ వార్డు నరవలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెందుర్తి నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వంగలపూడి గణేష్, దళిత నాయకులు అప్పన్న ములకలపల్లి అప్పారావు గుడివాడ శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు గల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మెయిన్ రోడ్‌లోగల జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. ఆయన సమాజానికి అందించిన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.

నేడు యదావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం యథావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అలాగే కాల్ సెంటర్ 1100ను సంప్రదించి కూడా ప్రజలు వినతులను నమోదు చేసుకోవచ్చని, వాటి తాజా స్థితిని తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రజలు ఈ వేదికలను ఉపయోగించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రకటన ద్వారా సూచించారు. అధికారులంతా నిర్ణీత సమయానికి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి చేరుకోవాలని ఆదేశించారు.

వైభవంగా తులసి పూజ

విశాలాంధ్ర-భీమిలి : శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆశాడ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) పర్వ దినం సందర్భముగా తేదీ. 06-07-2025 ఆదివారం ఉదయం 10 గ నుండి 12:30 ని వరకు శ్రీ వారికి లక్ష తులసి పూజ వైభవముగా జరిగినది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణజరిగినది. ఈ కార్యక్రమం ఆలయ ధర్మ కర్తలు కలిగొట్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, విష్ణు, శ్రీ కిషోర్ వారి బృంద పర్య వేక్షణలో జరుగగా, ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీ, కలిగొట్ల శ్రీనివాసరావు, వి బంగారు రాజు, హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవముగా జరిగినవి.

దేశ సమైక్యతకు చిహ్నం శ్యాంప్రసాద్ ముఖర్జీ

వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ మూల వెంకటరావు

విశాలాంధ్ర-పెందుర్తి : జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశసమైక్యతకు చిహ్నంగా నిలిచారని, దశాబ్దాల కాలం క్రితమే ఆయన సిద్ధాంతాలు దేశ ప్రజలను ఏక త్రాటిపై నడిపించాయని భారతీయ జనతా పార్టీ బీసీ నేత, వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ మూల వెంకట్రావు అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ 123వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం నగరంలోని బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, మాజీ అధ్యక్షుడు సురేంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి కాశి విశ్వనాదరాజు తదితరులతో కలిసి మూల వెంకటరావు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ఆశయ సాధన కోసం బిజెపి శ్రేణులు అందరూ సమైక్యంగా పోరాడాల్సి ఉందన్నారు. మతపరంగా దేశాన్ని విభజించే కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ కేవలం 23 ఏళ్ళ వయసులోనే లండన్ లోని లింకన్ విద్యాలయం నుంచి బారిస్టర్ పట్టా పొంది, బ్రిటీష్ పాలనలో భారతీయుడుగా అరుదైన ఘనత సాధించారని వెల్లడించారు. 33 ఏళ్ళ వయస్సులో కలకత్తా విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ గా (1933-33) నియమితులైన శ్యాం ప్రసాద్ తన పదవీకాలంలో విద్యారంగానికి కొత్త బాట చూపారన్నారు. భారతీయ భాషలకు ప్రోత్సాహం, శాస్త్రీయ అభివృద్ధి, మహిళలకు విద్య పట్ల ఆసక్తి కలిగించి, విద్య ద్వారా జాతీయ చైతన్యాన్ని ప్రేరేపించగలిగారని తెలిపారు. విద్య అంటే కేవలం పాఠాలు బోధించడం మాత్రమే కాదు, దేశానికి ఆత్మను నూరిపోసే సాధనం అని శ్యాం ప్రసాద్ తన బోధనలతో రుజువు చేశారని వెంకట్రావు పేర్కొన్నారు. ఆర్టికల్ 370 వల్ల దేశ విభజన జరిగే ప్రమాదం ఉంటుందని అనాడే గుర్తించిన శ్యాంప్రసాద్ ఆందోళన వెలిబుచ్చారన్నారు. సెక్యులరిజం పేరిట ఓటు బ్యాంకు రాజకీయాలు దేశ మౌళిక స్వరూపాన్ని మార్చేస్తాయన్న శ్యాం ప్రసాద్ వ్యాఖ్యలు నిజమైనాయని పేర్కొన్నారు. 1951 లో ఆరెస్సెస్ మద్దతుతో జనసంఘ్‌ను ప్రారంభించిన శ్యాం ప్రసాద్, దేశం మతం ప్రాతిపదికగా చీలిపోవడం ఎంత విపరీత పరిణామాలకు దారితీస్తుందో ఆనాడే ఊహించారని వెంకట్రావు గుర్తు చేశారు. కేవలం 51 ఏళ్లకే దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన జాతీయవాది శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని, వారి మరణానికి గల కారణంపై విచారణ జరపాలని ఆయన తల్లి, భారత ప్రధాని నెహ్రూను కోరినా మౌనమే సమాధానంగా నిలిచిందని తెలిపారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ లాంటి నాయకులు ఆరోజులలో కొందరైనా ఉన్నారు కాబట్టి దేశంలో మంచి ఆలోచనలతో ఉద్యమాలు నడిచాయని లేకుంటే పదవీ రాజకీయాలే శాశ్వతంగా మిగిలి, జాతీయతతో సంబంధంలేని తరాలు పుట్టుకొచ్చేవన్నారు. దీనిని నివారించిన ఘనత శ్యాంప్రసాద్ ముఖర్జీ దేనని నమ్ముతూ, భారతీయ జనతా పార్టీ తరపున ఆయనకు ఘన నివాళులర్పించినట్లు మూల వెంకట్రావు తెలిపారు.

ఉమా నారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు

- నేత్ర, దంత వైద్య పరీక్షలు
- 300 మందికి తనిఖీలు, 100మందికి కళ్ళజోళ్ళు పంపిణీ

విశాలాంధ్ర-ఆనందపురం : మండలం ఎల్విన్ పాలెం పంచాయతీ పరిధిలో ఉమా నారాయణ ఫౌండేషన్ సొంత నిధులతో వైద్య పరీక్షలు, కళ్ళజోళ్ళు పంపిణీ, ఉచిత మెగా నేత్ర, ఉమా నారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లోడగలవాని పాలెం గ్రామంలో ఉచిత మెగా నేత్ర దంత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భీమిలి జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల హాజరయ్యారు. తగరపువలస ఎన్నారై హాస్పటల్, వేములవలస అమ్మ ఆప్టికల్ అండ్ ఐ క్లినిక్ నుంచి వచ్చిన వైద్య బృందం శిబిరంలో పాల్గొని వందలాదిమందికి వైద్య సేవలు అందించారు. కంటి పరీక్షల కోసం ఆప్తమాలజిస్ట్ డాక్టర్లు రావడం జరిగింది. చూపు మందగించిన రోగులకు ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేయబడగా, 100 మందికి పైగా పేషెంట్లకు త్వరలో కళ్లద్దాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దంత వైద్య విభాగంలో డెంటిస్టులు పళ్ల తనిఖీ చేసి, అవసరమైనవారికి పళ్ళు శుభ్రపరచడం, పిప్పి పళ్ళు తొలగింపు, రూట్ కెనాల్ వంటి చికిత్సలు కూడా ఉచితంగా చేశారు. మొత్తం 350 మందికి పైగా పేషెంట్లు ఈ శిబిరంలో సేవలు పొందారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల నాగ సందీప్ ముఖ్య అతిథిగా హాజరై, నిర్వాహకుల్లో ఒకరైన బమ్మిడి తారక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు నాడు తల్లిదండ్రుల పేరున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం తన ధ్యేయం" అని తెలిపారు. యువత అందరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆప్టికల్ అండ్ ఐ క్లినిక్ నిర్వాహకులు రవిబాబు, మాజీ జడ్పిటిసి బమ్మిడి ఉమా, సూర్యనారాయణ జనసేన పార్టీ నాయకులు పంచకర్ల సందీప్, శాకరి శ్రీనుబాబు, కోరుకొండ మూర్తి,నాగోతి నాగమణి, తాట్రాజు అప్పారావు తమ్మిన అప్పలరాజు ,బంక సత్యం, లోడగల సురేష్, రాజు, నాని, మీసాల సత్యనారాయణ, కాకర సురేష్, లోడగల వెంకట్రావు , ప్రసాదరావు పట్నాయక్, ఉప్పాడ అప్పారావు, పెంట రాజు, కంచి బోయిన శ్రీను,అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు

విశాలాంధ్ర-అనందపురం : జనసేన పార్టీ అంటే క్రమశిక్షణతో కూడిన పార్టీ, పార్టీ ఆదేశాలు సారం నడుచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు జనసైనికుడు పైన ఉంది. కావున జనసేన పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తే వారిపై పార్టీ ఉల్లంఘించిన వారిపై జనసేన పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకొని బడతాయని మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు తెలిపారు. ఆదివారం అనందపురం రూరల్ పార్టీ కార్యాలయంలో భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలో 26 పంచాయతీల నుంచి జనసేన నాయకులకు తెలియపరచి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ త్వరలో జనసేనపార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి గ్రామస్థాయి కమిటీలు త్వరలో ఏర్పాటు చేసుకుంటామని, సమావేశాలకి హాజరుకాని మండల కమిటీ నాయకులను రెండు మూడు సార్లు చూసి కమిటీ నుంచి మార్చడం జరుగుతుందని, అధికారం చేపట్టి నేటికీ ఏడాది గడుస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో మండల పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా మండల కమిటీకి తెలపాలని తద్వారా సమస్యలు పరిష్కారం దిశగా ఇన్చార్జి సందీప్ కి అందజేస్తామని ప్రతి కూటమి సమావేశాలకు ఇంచార్జ్ఆదేశాల మేరకు హాజరుకావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, శివకృష్ణ, వీర మహిళ రామలక్ష్మి, మండల కమిటీ సభ్యులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

అండర్-13 జిల్లా చెస్ చాంపియన్ ఫలితాలు

విశాలాంధ్ర-పెందుర్తి : విశాఖ జిల్లా అండర్-13 ఓపెన్, గర్ల్స్ -2025 చదరంగం సెలక్షన్స్ తుది ఫలితాలను విశాఖ చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రంగల బాబురావు వెల్లడించారు. ఆదివారం విశాఖ వాలి స్కూల్ వేదికగా, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ తరుపున చెస్ అకాడమీ ఆర్గనైజర్ గా నిర్వహించిన పోటీలలో ఓపెన్ కోసం 138 మంది, గర్ల్స్ కోసం 53 మంది పాల్గొన్నారని ఆయన తెలిపారు. పోటీల్లో గెలుపొందిన మొదటి ఇద్దరు క్రీడాకారులు, ఆగస్టు 2,3 తేదీలలో,కృష్ణ జిల్లాలో జరిగే అండర్-13 ఓపెన్, గర్ల్స్-2025 రాష్ట్ర చాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఓపెన్‌లో కృష్ణ వరణ్య పొట్నూరు 7 పాయింట్లతో 500 క్యాష్ ప్రైస్‌తో మొదటి స్థానం, శివేన్ కనకాల 6పాయింట్లతో 400 క్యాష్ ప్రైస్‌తో రెండవ స్థానం గెలుచుకున్నారని చెప్పారు. గర్ల్స్ విభాగంలో దివ్య దర్శిని మోయదా 6 పాయింట్లతో 500 క్యాష్ ప్రైస్‌తో మొదటి స్థానం, అఫ్షీన్ మొహమ్మద్ 5 పాయింటుతో 400 క్యాష్ ప్రైస్‌తో రెండవ స్థానం గెలుచుకున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ బాబురావు, మణికంఠ, ఉమామహేశ్వరరావు, శ్రీకాంత్, టోర్నమెంట్ డైరెక్టర్ డి అప్పన్న, ఆర్బిటర్స్ ఎం వి ఎస్ ప్రసాద్, పవన్, రవితేజ, వరప్రసాద్ పద్మావతి, ప్రశాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారి సేవలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్లు

విశాలాంధ్ర-పెందుర్తి : ఏపీ గవర కార్పొరేషన్ డైరెక్టర్లు వేగి పరమేశ్వరరావు, మల్ల రామకృష్ణ తదితరులు ఆదివారం ఉదయం బిగ్ బ్రేక్ దర్శనంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. పెందుర్తి గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు కూడా అయిన వేగి పరమేశ్వరరావు కుటుంబ సభ్యులతో పాటు మల్ల రామకృష్ణ కుటుంబ సభ్యులు ఇతర సేవా సంఘం సభ్యులు శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్రస్థాయి పదవులు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ లకు వారు కృతజ్ఞతలు తెలియజేసి, శ్రీవారికి మొక్కులు చెల్లించినట్లు పరమేశ్వరరావు తెలియజేశారు.

తొలి ఏకాదశికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-పద్మనాభం : పద్మనాభం మండలంలో కొలువైయున్నటువంటి శ్రీ అనంతపద్మనాభ స్వామి కొండపై అనంత పద్మనాభ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని చుట్టుపక్కల గ్రామాలనుంచే కాక ఇతర మండలాల నుంచి కూడా వేకువ ఉజాము నుంచి భక్తులులు పోటెత్తారు. కొండపై ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత భక్తులు తాకిడి ఎక్కువైందని పండితులుఆలయ తెలియజేస్తున్నారు. తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి ప్రత్యేక అలంకరణ వేద పండితులుచేశారు ప్రత్యేక పూజలు విశేష పూజలు ప్రత్యేక భక్తిశ్రద్ధలతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఉక్కు నిర్వాసిత కాలనీలో అస్తవ్యస్తంగా మురుక కాలువలు

విశాలాంధ్ర-పెదగంట్యాడ : గాజువాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు సమావేశం పెదగంట్యాడలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అదితిగా ఏపీసీసీ స్పోక్స్ పర్సన్ మరియు ఏపీ, తెలంగాణ స్టేట్ ఇంటుసి వైస్ ప్రెసిడెంట్ జెర్రీపోతుల ముత్యాలు పాల్గొని మాట్లాడుతూ ఇటీవలే బారీ వర్షాలు కారణంగా పెదగంట్యాడ ఉక్కు నిర్వాసితుల కాలనీలో మురుక కాలువలు అన్ని ఎక్కడకు అక్కడ చెత్తా చెదారంతో మూసుకపోయి రోడ్డుపైకి వరద నీరు ప్రవహించడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంత ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకొని ఉన్నారు. కావున జీవీఎంసీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు దీనిపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది లేడియెడల ప్రజలను చైతన్య వంతులను చేసి ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ 64,65,వార్డు అధ్యక్షులు యరబాల భూలోక, ఎంఎస్. వర్మ, జిల్లా ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి ములకలపల్లి రాజబాబు, శనివాడ హరి బాబు, కోరాడ చిన్నారావు, సీహెచ్.అప్పలనరసయ్య, కట్టా అప్పారావు, రాజు పాల్గొన్నారు.

ప్రేమసమాజం చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తా...

పాలకవర్గసభ్యుడు వైఎస్ జగన్నాథరావు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు, కేంద్ర గవర సంఘం సీనియర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వైయస్ జగన్నాథ రావు ప్రేమ సమాజం పాలకవర్గం సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా 72 సంఘాల ప్రతినిధులు ఘణంగా సత్కరించారు. న్యూకాలనీ లోని గవర కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర గవర సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ తో పాటు,వివిధ సంఘాల కార్యవర్గం జగన్నాధరావును సత్కరించింది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ప్రేమ సమాజం అభివృద్ధి కోసం జగన్నాథ రావు కృషి చేయాలన్నారు. జగన్నాథరావు మాట్లాడుతూ ప్రేమసమాజం లోని చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం శాయశక్తులా ప్రయత్నిస్తానన్నారు. గౌరీ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి శరగడం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'సుపరిపాలన గడపగడపకు' కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-మల్కాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు సుపరిపాలన గడపగడపకు అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం పారిశ్రామికతం పరిధి61వ వార్డులో నిర్వహించిన కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వం పివి గణబాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అర్హులైన ప్రతి ఒకరికి పెన్షన్ లో అందించడంలో తమ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని అన్నారు స్థానిక సమస్యలు పరిష్కారంలో కూడా. తెలియని తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్, సీనియర్ నాయకులు, మహిళా అధ్యక్షురాలు సరస్వతి శ్రీలక్ష్మి స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైమ్ డేకి ముందు అమేజాన్ బ్యూటీ వెర్స్ 2025

విశాలాంధ్ర-విశాఖపట్నం : బెల్లా విటా, విష్ కేర్, యాక్సిస్ వై సహకారంతో మేబిలైన్ సమర్పించు అమేజాన్ బ్యూటీ వెర్స్ యొక్క రెండవ ఎడిషన్‌తో అమేజాన్ ఇండియా ముంబయిని ఈ రోజు సౌందర్య ఆవిష్కరణగా మార్చింది. ప్రైమ్ డే 2025 (జులై 12 నుంచి 14వరకు)కి ముందు నిర్వహించబడిన ఈ ఆహ్వానితులకు మాత్రమే కార్యక్రమం లీనమయ్యే సౌందర్య అనుభవం కోసం వర్క్ షాప్స్ కోసం ఒకే చోటకు 600 మందికి పైగా సౌందర్య ఔత్సాహికులను తెచ్చింది. ఈ కార్యక్రమంలో భూమి పడ్నేకర్, నీనా గుప్తా, కృతి సనన్, సుషాంత్ దివ్ గికర్, ప్రైమ్ సభ్యులు, క్రియేటర్లు మరియు పారిశ్రామిక నాయకులు సహా బాలీవుడ్ దిగ్గజాలు కూడా పాల్గొన్నారు. హైఫెన్, క్రూవే, లేనిఏగే, టీ ఫిట్, మిలాని, రియల్ టెక్నిక్స్, నాటికా ఫర్ హర్, లామెల్ మరియు ఇంకా ఎన్నో ప్రముఖ సౌందర్య బ్రాండ్స్ కి చెందిన కొత్త విడుదలల ప్రత్యేకమైన ఫస్ట్ లుక్ ను హాజరైన వారు అందుకున్నారు. అమేజాన్ బ్యూటీవెర్స్ 2025ని పరిచయం చేయడానికి ప్రైమ్ సభ్యులు మరియు అమేజాన్ ఇన్ ఫ్లూయెన్సర్స్ కోసం సౌందర్య ఆవిష్కరణను పునః ఊహించిన ప్రత్యేకమైన కార్యక్రమం," అని సిద్ధార్థ భగత్, డైరెక్టర్ - అమేజాన్ బ్యూటీ, ఇండియా అన్నారు. "నిపుణులు నాయకత్వంవహించిన వర్క్ షాప్స్, ఇంటరాక్టివ్ షోకేసులు, మరియు బ్యూటీ టెక్ అనుభవాలతో సౌందర్య బ్రాండ్స్ యొక్క విస్తృతమైన ఎంపికను బ్యూటీ వెర్స్ ఒక చోట చేర్చింది. ప్రేరేపించడానికి మరియు అవగాహన కలిగించడానికి రూపొందించబడిన ఈ ప్లాట్ ఫాం అమేజాన్ బ్యూటీ బాధ్యతను సమీకృత, ట్రెండ్-ఫార్వర్డ్, మరియు టెక్- ప్రారంభించబడిన బ్యూటీ ఆవిష్కరణ కోసం ఒక గమ్యస్థానంగా శక్తివంతం చేస్తోంది అని చెప్పారు.

మహీంద్రా ఎలక్ట్రికల్ ఎస్యూవీలకు ఆదరణ

విశాలాంధ్ర-విశాఖపట్నం : మహీంద్రా యొక్క ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎస్‌యూవీలు భారతదేశంలో ఈవీ మార్కెట్ నాయకులుగా మారాయని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. మరింత కస్టమర్ నమ్మకం మరియు ఉత్సాహానికి ధన్యవాదాలు తెలుపుతూ దేశవ్యాప్తంగా ప్రతి 10 నిమిషాలకు ఒక మహీంద్రా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ అమ్ముడవుతుందన్నారు. మహీంద్రా దాని ప్రశంసలు పొందిన బీ 6 మరియు ఎక్స్ఈవీ9 ఈ ఈఎస్యూవీ లకు జూలై నుండి లకు రూ. 21.90 లక్షల ధర వద్ద డెలివరీలను ప్రారంభిస్తోందన్నారు. బలమైన కస్టమర్ ఫీడ్‌బ్యాక్‌కు ప్రతిస్పందిస్తూ, ప్యాక్ టూ ఇప్పుడు ప్రస్తుతం ఉన్న 59 కే డబ్ల్యూ హెచ్ వేరియంట్‌తో పాటు 79 కే డబ్ల్యూ హెచ్ బ్యాటరీ ఎంపికను కలిగి ఉంటుందన్నారు. ఇది వరుసగా 500 కిలోమీటర్ల మరియు 400 కిలోమీటర్ల వాస్తవ ప్రపంచ నగర శ్రేణులను అందిస్తుందన్నారు.

ప్యాక్ రెండు కోసం ఎక్స్-షోరూమ్ ధరలు : ధర ఛార్జర్ & ఇన్‌స్టాలేషన్ ఖర్చును కలిగి ఉండదని, రెండు ఛార్జర్ ఎంపికలు, 7.2 లేదా 11.2 , చార్జిబుల్ ప్రాతిపదికన లభిస్తాయన్నారు. అన్ని వేరియంట్లకు డెలివరీ సమయంలో ధరలు వర్తిస్తాయని, రెండు బ్యాటరీ ఎంపికలు మహీంద్రా యొక్క అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సూట్‌తో సమగ్రంగా అమర్చబడి ఉంటాయన్నారు. వీటిలో 16 స్పీకర్ హర్మాన్ కార్డాన్ సౌండ్ సిస్టమ్ డాల్బీ అట్మోస్, పూర్తి గాజు పైకప్పు, లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (లెవల్ 2 ఎడాస్), ఎక్స్ ఈ వీ 9 ఈ లోని ట్రిపుల్-స్క్రీన్ వైడ్ సినిమాస్కోప్, మరియురేస్-రెడీ డిజిటల్ కాక్‌పిట్ ఇన్ 6-ఇన్నోవేషన్, సేఫ్టీ మరియు మోడరన్ లగ్జరీని సజావుగా కలపడం.అదనంగా, మహీంద్రా ప్యాక్ త్రీ నుండి ప్రీమియం సేజ్ లెథెరెట్ ఇంటీరియర్‌లతో 6 ప్యాక్ రెండు సమృద్ధిగా ఉందన్నారు. కొత్త ప్యాక్ రెండు 79 కె డబ్ల్యు హెచ్ వేరియంట్‌కు వారి బుకింగ్‌లను అప్‌గ్రేడ్ చేసే అవకాశం ఉంటుందని, వశ్యత మరియు కస్టమర్ ఎంపికను అందించడానికి మహీంద్రా యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. 11.90 లక్షల నుండి, ప్యాక్ రెండు ప్యాక్ మహీంద్రా ప్రీమియం ఎలక్ట్రిక్ మొబిలిటీని భారతదేశం అంతటా 300 కి పైగా ప్రదేశాలలో ఉన్న మహీంద్రా యొక్క బలమైన సేవా నెట్‌వర్క్ మద్దతు అందుబాటులో ఉంటుందని చెప్పారు.

పెంపుడు కుక్కలకు ప్రత్యేక ర్యాబిస్ వ్యాధి నిరోధక వ్యాక్సిన్ తప్పనిసరి

రాబిస్ వ్యాధి నిరోధక టీకాలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-విశాఖ సిటీ : కుక్కల నుండి మనుషులకు వ్యాపించి వ్యాధుల పట్ల డాగ్ లవర్స్ జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ ఎన్ కరుణాకర్ అన్నారు. జెనోసిస్ డే సందర్భంగా చిన్న గదిలో పశువైద్యశాలలో ఆదివారం కుక్కలకు ఉచితంగా రాబిస్ వ్యాధి నివారణ టీ కాలు వేశారు. ఈ సందర్భంగా కుక్కల్లో వచ్చే వ్యాధుల పట్ల యజమానులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా 2005 పైగా జెనెసిస్ వ్యాధులు వాటి లక్షణాలు కుక్కల యజమానులకు వివరించారు. కుక్కల్ని పెంచే ప్రతి యజమాని రాబిస్ వ్యాధి నిరోధక కేకాలు వేయించాలని, వ్యాధి వలన ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ప్రమాదానికి దూరంగా ఉండాలంటే ప్రతి ఏటా రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కోరారు. సమర్థత శాఖ సంచాలకులు డాక్టర్ ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పిచ్చి కుక్క కాటుకు గురైన వారికి ముందు జాగ్రత్తగా ప్రధమ చికిత్స చేసి సబ్బుతో కడిగి టిటి ఇంజక్షన్ వేయించాలని తద్వారా రాబిస్ వ్యాధి నాడీ వ్యవస్థకు చేరకుండా రోగిని కాపాడుకోవచ్చని తెలిపారు. కుక్క కాటుకి గురైన వ్యక్తికి 0. 3,7,11, మరియు28, రోజుల వరకు వ్యాధి నిరోధక కేక వేయించుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ ఎ అప్పారావు ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మల్కాపురం : ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 40వ వార్డు గాంధీగ్రామ్ పశువుల ఆసుపత్రి (జంతు సురక్షణ నిలయం) డాక్టర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇంజక్షన్ కుక్కలకు వేసే కార్యక్రమాని వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ ఇంట్లో కుక్క పిల్లి వంటి జంతువులను, చాలామంది పెంచుకుంటూ కుటుంబ సభ్యులు మాదిరిగా చూసుకుంటారు. అయితే అజాగ్రత్తగా ఉంటే వీటి ద్వారా రేబిస్ వంటి వ్యాధులు రాకుండా టీకాలు వేయించుకోవడం మంచిదన్నారు.

శ్రీ మరిడిమాంబను దర్శించుకున్న కార్పొరేటర్ ముమ్మన

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు వరలక్ష్మినగర్ లో గల శ్రీ మరిడిమాంబ (పశువులమ్మ) అమ్మవారి పండుగ ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పెందుర్తి బిజెపి నాయకులు,స్థానిక 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని అమ్మవారికి పంచామృతాభిషేక విశేష కుంకుమ పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు,చల్లని దీవెనలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 95,97వ వార్డుల బిజెపి అధ్యక్షులు చిక్కాల సతీష్, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన వెంకట సంతోష్, గ్రామ పెద్దలు అప్పికొండ రాంబాబు, గంట్ల నర్సింహమూర్తి, కోన కళ్యాణ్,ప్రభాకర్, వర్మ, చేవ్వేటి జల్లుబాబు, గంట్ల లక్ష్మి, భాగ్యలక్ష్మి, వేణు, రామలక్ష్మి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.